


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 55 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | వెల : 2-00

# క్షేత్రస్థాయికి వెళ్లండి



- పర్యటనలకు మీరు వెళతారా... నేను రావాలా?
- ప్రజల్లోకి వెళ్లి మాట్లాడితేనే సమస్యలు తెలుస్తాయి
- గదుల్లో కూర్చుంటే వాస్తవాలు తెలియవు
- రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై సమీక్షలో 2జిల్లాల కలెక్టర్లపై సీఎం ఆగ్రహం
- ప్రజల ప్రాణాలు పోవడానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- మీరు క్షేత్రస్థాయికి వెళ్లకపోతే నేను మొదలుపెడతా'

స్వర్ణసాగరం అమరావతి

నీటి కాలుష్యం కారణంగా శ్రీకాకుళంలో డయేరియా, రాజమహేంద్రవరంలో కల్తీ పాల కారణంగా పలువురు మృతిచెందిన ఘటనలపై నిర్వహించిన సమీక్షలో రెండు జిల్లాల కలెక్టర్లపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్లు నిత్యం ప్రజల్లో ఉండాలని, అప్పుడే అనుకున్న మార్పు రాష్ట్రస్థాయిలో చూపించగలమని అన్నారు. ఘటన జరిగాక స్పందిస్తే ఉపయోగం ఉండదని, ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తతతో ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలని సీఎం సూచించారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య, పురపాలక శాఖలపై గురువారం నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధితులకు అందుతున్న వైద్యంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'జిల్లా కలెక్టర్లు అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేయాలి. కిందిస్థాయి యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసేందుకు ప్రతి అధికారీ క్షేత్రస్థాయిలో పర్యటించాలి. ఒక్కోసారి ఒక్కో శాఖపై ఆకస్మిక తనిఖీకి కలెక్టర్లు వెళ్తే మంచి ఫలితాలొస్తాయి. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితమైన ఘటనలో - మిగతా3లో



# బంధం బలోపేతం

- రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం
- త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ
- కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం
- భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు

2

# తప్పు ఒప్పుకోకుండా ఉపన్యాసాలా?



- చంద్రబాబు సర్కారుపై మండలిలో విపక్ష నేత బొత్స మండిపాటు
- తాను చెబితేనే రాయలసీమ లిఫ్టును చంద్రబాబు ఆపారని
- అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు
- రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అంశంపై జవాబు చెప్పకుండా రాజకీయాలెందుకు బాబూ?
- వైఎస్ జగన్ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను పూర్తి చేస్తారా? లేదా?
- చంద్రబాబు రాయలసీమ ద్రోహి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలు

స్వర్ణసాగరం అమరావతి

"ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.. అది వాస్తవమా? కాదా?.. రేవంత్ వ్యాఖ్యలను చంద్రబాబు ఎందుకు ఖండించలేదు? రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా?.. అది చూస్తూ మేం ఊరుకోవాలా? ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సభలో మేం ప్రశ్నిస్తే సమాధానం చెప్పరా? మీరు ఏం చెప్పినా మేం తలూపాలా..?" అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందో లేదో సూటిగా జవాబు చెప్పాలి అని నిలదీశారు. అధికారపక్షం జవాబు చెప్పకుండా దాటవేయటాన్ని బట్టి రేవంత్‌రెడ్డి చెప్పిందే - మిగతా3లో

# ఉద్యోగులపై క్రమశిక్షణ కేసుల పరిష్కారంలో ఇంత జాప్యమా?



- 6 నెలల్లో పరిష్కరించాలన్న నిబంధనలు అమలు కావడం లేదు
- ఇక నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తాం
- హైకోర్టు స్పష్టీకరణ
- 4 నెలలకు ఒకసారి పురోగతిని తెలపాలని ప్రభుత్వానికి ఆదేశం

స్వర్ణసాగరం అమరావతి

ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల కేసుల విచారణ ప్రక్రియలో జరుగుతున్న అసాధారణ జాప్యంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మూడు నుంచి ఆరు నెలల్లో ఈ కేసులు పరిష్కారం కావాలన్న ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ కేసులను ఒక కొలిక్కి తెచ్చేందుకు అసాధారణ నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న 5,424 కేసులు పరిష్కారం అయ్యే వరకు - మిగతా3లో



## ఎన్సీఈఆర్టీ వివాదాస్పద పాఠ్యపుస్తకంపై సంపూర్ణ నిషేధం

- న్యాయవ్యవస్థను కించపరిచే అంశాలను మరే రూపంలోనూ వ్యాప్తి చేయరాదు
- సుప్రీంకోర్టు సీజేఐ ధర్మాసనం ఆదేశం
- వివాదాస్పద పాఠ్యాంశంపై క్షమాపణలు తెలిపిన కేంద్రం

2



## నిర్లక్ష్యం, కుట్రకోణంలోనూ దర్యాప్తు

- బారామతి విమాన ప్రమాద ఘటనపై
- మహారాష్ట్ర సీఐడీ వెల్లడి
- మంత్రి రామ్మోహన్ నాయుడు రాజీనామాకు ఎన్సీపీ (ఎస్పీ) డిమాండ్

# వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలి

## అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం

స్వర్ణసాగరం అమరావతి

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వీఎంఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్‌ను త్వరగా విడుదల చేయాలని సూచించారు. సచివాలయంలో వీఎంఆర్‌డీఏ అధికారులతో ఆయన సమీక్షించారు. వీఎంఆర్‌డీఏకు మొదటిసారి మాస్టర్‌ప్లాన్‌ను ఖరగ్‌పూర్ ఐఐటీ చేత ప్రభుత్వం రూపొందిస్తోందని వెల్లడించారు. విశాఖపట్నం–కాకినాడ పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రో కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (వీకే పీసీపీఐఆర్) మాస్టర్‌ప్లాన్‌ను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. విశాఖ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు టెండర్లు పిలిచిన ఏడు రోడ్ల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. భోగాపురం నుంచి అనకాపల్లి జిల్లా రాంబిల్లి వరకు విశాఖపట్నం సెమీ రింగ్ రోడ్డు అంశంపై చర్చించారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపడుతున్న ఆరు ప్రాజెక్టులను అధికారులు మంత్రికి వివరించారు. నియోజకవర్గాల్లో చేపడుతున్న ఇంజినీరింగ్ పనులు, విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలోని ప్రాజెక్టులు, కైలాసగిరి మాస్టర్‌ప్లాన్‌పై చర్చించారు.



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# బంధం బలోపేతం

స్వర్ణసాగరం జెరూసలేం

భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయానికొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి.

**ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం**

మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా--ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది.

**ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదు**

ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఇరుదేశాలకూ లబ్ధి చేకూర్చేలా ఈ ఒప్పందం ఉంటుందన్నారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదనకు సాంకేతిక సాయం అందించడానికి ఇజ్రాయెల్‌తో కలిసి 'సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' సంఖ్యను పెంచుతామన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టిన దేశాలకే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ స్పష్టంచేశారు. భారత్, ఇజ్రాయెల్ ఈ రంగంలో కలిసి పని చేస్తాయన్నారు.

**ఎఫ్‌టీఏపై మూడు నెలల్లో చర్చలు**

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు మే నెలలో జరుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి దశ చర్చలు ఇటీవలే ముగిశాయి. వస్తువులు, సేవల్లో వాణిజ్యం, మేధో సంపత్తి హక్కులు, డిజిటల్ ట్రేడ్ వంటి అంశాలపై ఇరుపక్షాలు సంప్రదింపులు జరిపాయి. భారత్, ఇజ్రాయెల్ మధ్య వాణిజ్యం 3.62 బిలియన్ డాలర్లకు చేరింది. ఆసియాలో ఇజ్రాయెల్‌కు రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి భారత్ కావడం విశేషం.

**టెక్ కంపెనీలకు ఆహ్వానం**

భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని ఇజ్రాయెల్ టెక్నాలజీ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. భారత యువతతో కలిసి పనిచేయాలని కోరారు. జెరూసలేంలో ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనను బెంజమిన్ నెతన్యాహూతో కలిసి మోదీ తిలకించారు. దీనిపై 'ఎక్స్'లో పోస్టుచేశారు.

**'భారతీయ' యూదులతో మోదీ భేటీ**

భారతీయ మూలాలున్న యూదులతో ప్రధాని మోదీ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో ఆత్మీయంగా సంభాషించారు. ఇజ్రాయెల్‌లో 85 వేల మందికిపైగా భారతీయ మూలాలున్న యూదులు ఉన్నారు. వీరిలో చాలామంది భారత్ నుంచి వలసవచ్చినవారే. ప్రధాని మోదీ మాటల మనిషి కాదు.. చేతల మనిషి అని యూదు ప్రముఖుడు, అష్కెలాన్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రికీ షాహ్ అన్నారు. మోదీతో భేటీ కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో రెండు రోజుల పర్యటన పూర్తిచేసుకొని గురువారం సాయంత్రం స్వదేశానికి బయలుదేరారు.

**ఇజ్రాయెల్ అధ్యక్షుడితో మాటామంతి**

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల స్నేహానికి గుర్తుగా హెర్జోగ్ అధికారిక నివాసం వారిద్దరూ కలిసి తొలుత 'ఓక్' మొక్క నాటారు. అనంతరం భేటీలో కీలక అంశాలపై చర్చించుకున్నారు. విద్య, స్టార్టప్‌లు, నవీన ఆవిష్కరణలు, టెక్నాలజీ, అనుసంధానం తదితర అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్‌లో పర్యటించాలంటే హెర్జోగ్‌ను మోదీ ఆహ్వానించారు.

**యాద్ వశేమ్ స్మారకం వద్ద నివాళులు**

జెరూసలేంలో యాద్ వశేమ్ స్మారకాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. మారణహోమంలో బలైపోయిన యూదులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదీ వెంట బెంజమిన్ నెతన్యాహూ కూడా ఉన్నారు. 'హాల్ ఆఫ్ నేమ్స్'ను వారు సందర్శించారు. మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువుల పేర్లను మోదీకి నెతన్యాహూ చూపించారు.

# నిర్లక్ష్యం, కుట్రకోణంలోనూ దర్యాప్తు

స్వర్ణసాగరం పుణె/ముంబై

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రాణాలను బలి తీసుకున్న బారామతి విమాన ప్రమాదం ఘటనలో ప్రధానంగా నిర్లక్ష్యం, కుట్ర కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు రాష్ట్ర నేర పరిశోధన విభాగం(సీఐడీ) గురువారం తెలిపింది. జనవరి 28న జరిగిన విమాన ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్న సీఐడీ అధికారులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్‌పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తన వాంగ్మూలమిచ్చారు. ఆ ప్రమాదం జరిగిన పరిస్థితులను ఆయన మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు. వీఎస్ఆర్ సంస్థ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశం గురువారం రాష్ట్ర శాసన మండలిలోనూ ప్రస్తావనకు వచ్చింది. ప్రమాద ఘటనకు దారి తీసిన అన్ని అంశాలను సభ ముందుంచాలని ప్రభుత్వానికి కౌన్సిల్ చైర్మన్ సూచించారు. ఈ నేపథ్యంలో సీఐడీ అదనపు డీజీపీ సునీల్ రామానంద్ మీడియాతో మాట్లాడారు. బారామతి విషాద ఘటనపై శాస్త్రీయ పద్ధతిలో సవివరమైన దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా లేక నేరపూరిత నిర్లక్ష్యం దాగుందా అనేది తేలుస్తామని చెప్పారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాసిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందాక ఆ వివరాలను కూడా చేరుస్తామని వివరించారు. నేర పూరిత కోణం దాగుంటే కేసు నమోదు చేస్తామని కూడా ఆయన అన్నారు. ఇలా ఉండగా, అజిత్ పవార్ అన్న కుమారుడు రోహిత్ పవార్ గురువారం పుణెలో సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి అధికారులకు తన వాంగ్మూలం ఇచ్చారు. వీఎస్ఆర్ వెంచర్స్‌పై కేసు నమోదు చేయాలని సీబీఐ అధికారులను కోరినట్లు అనంతరం ఆయన మీడియాకు వెల్లడించారు. వీఎస్ఆర్ వెంచర్స్‌కు చెందిన విమానాలను నిలిపివేయాలంటూ మంగళవారం డీజీసీఏ ఆదేశాలిచ్చిన అంశంపై సీఐడీ మౌనంగా ఉండటంపై అనుమానం వ్యక్తం చేశారు. అజిత్ పవార్ తదితరుల మృతికి కారణమైన లేజర్‌జెట్ 45 విమానం వీఎస్ఆర్ వెంచర్స్ కంపెనీదేనని ఆయన చెప్పారు. ఈ కంపెనీకి ఆంధ్రప్రదేశ్‌లోని అధికార టీడీపీతో సంబంధాలున్నాయని ఆరోపించారు. ప్రమాదానికి బాధ్యత వహిస్తూ టీడీపీకే చెందిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. రోహిత్ పవార్, మరో నేత యోగేంద్ర పవార్‌తో కలిసి వీఎస్ఆర్ వెంచర్స్‌పై బారామతి తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఎస్ఆర్ వెంచర్స్, ఆ సంస్థ డైరెక్టర్లపై బుధవారం ఆయన ముంబైలోని మెరైన్ డ్రైవ్ పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు.

# ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి ఉంది!

డిజిటల్ ప్రపంచంలో ప్లాట్‌ఫామ్‌లు ఇకపై బాధ్యత నుంచి తప్పించుకోలేవని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తాము ప్రదర్శించే లేదా ప్రచురించే ప్రతి కంటెంట్‌కు పూర్తి బాధ్యత వహించాల్సిందేనని ఆయన కఠిన హెచ్చరిక చేశారు. ఆన్‌లైన్‌లో చిన్నారులు, సాధారణ పౌరుల భద్రతను కాపాడటం వారి ప్రాథమిక కర్తవ్యమని తెలిపారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడిన కేంద్ర మంత్రి, వేల ఏళ్లుగా మనుషుల సమాజం నిర్మించుకున్న విశ్వాస వ్యవస్థలను డిజిటల్ వేదికలు దెబ్బతీయకూడదని సూచించారు. కుటుంబం నుంచి న్యాయవ్యవస్థ, మీడియా, శాసనసభ వరకు ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి పనిచేస్తుందని గుర్తుచేశారు. అదే నమ్మకాన్ని డిజిటల్ ప్రపంచం కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.



**చట్టబద్ధమా కాదా అన్నది పరిశీలించాల్సిందే!**

డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటివరకు తాము కేవలం వేదిక మాత్రమేనని చెప్పే రోజులు ముగిశాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచానికి ఆతిథ్య వేదికలుగా మారిన ఈ ప్లాట్‌ఫామ్‌లు తమ వద్ద ప్రసారం అయ్యే సమాచారంపై బాధ్యత వహించాల్సిందేనని చెప్పారు. ఒక హోటల్ యజమాని తన హోటల్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకునే బాధ్యత తీసుకున్నట్లే, డిజిటల్ వేదికలు కూడా తమ వద్ద హోస్ట్ అయ్యే కంటెంట్ చట్టబద్ధమా కాదా అన్నది పరిశీలించాలన్నారు.

**చట్టపరమైన చర్యలు తప్పవ్**

అల్గారిథమ్‌ల ద్వారా వ్యాప్తి చెందే సమాచారం మోసపూరితమైందా? పౌరులకు హాని కలిగిస్తుందా? చిన్నారులపై ప్రభావం ఉంటుందా? నేరాలకు దోహదపడుతుందా? వంటి ప్రశ్నలకు ప్లాట్‌ఫామ్‌లే సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. బాధ్యతను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా!**

ఏఐ ఆధారిత కంటెంట్‌పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేరొకరి ముఖం, గొంతు, వ్యక్తిత్వాన్ని అనుమతి లేకుండా ఉపయోగించి కంటెంట్ సృష్టించడం అనైతికమని, దానికి నియంత్రణ అవసరమని పేర్కొన్నారు. డీప్‌ఫేక్‌ల ద్వారా లేనిది ఉన్నట్లు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. ఇలాంటి సాంకేతికతలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు.

**భవిష్యత్తులో డిజిటల్ రంగ అభివృద్ధికి కీలకం**

మీడియా పాత్రను ఉదాహరణగా తీసుకుంటూ, సమాచారాన్ని ధ్రువీకరించి మాత్రమే ప్రచురించడం, పాక్షికత లేకుండా వ్యవహరించడం, బాధ్యత వహించడం వంటి విలువల వల్లే మీడియాకు విశ్వసనీయత వచ్చిందన్నారు. ఇదే ధోరణిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు కూడా అనుసరించాలన్నారు. త్వరగా మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా డిజిటల్ రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు అవసరమని అభిప్రాయ పడ్డారు. సమాజం కోరుతున్న ఈ మార్పును ప్లాట్‌ఫామ్‌లు గౌరవించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని కాపాడటమే భవిష్యత్తులో డిజిటల్ రంగ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

**సమాజానికి మేలు చేసే దిశగా!**

ఇక రైల్వే రంగంలో సాంకేతికతను మరింతగా ప్రోత్సహించేందుకు కేంద్రం రైల్టెక్ విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశోధకులు సులభంగా రైల్వేలతో అనుసంధానం కావడానికి ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎండ్ టు ఎండ్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ రూపంలో అమలు చేస్తామని వెల్లడించారు. కొత్త సాంకేతికతలను ప్రయోగాత్మకంగా అమలు చేసి రైల్వే సేవలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. డిజిటల్ వేదికలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజానికి మేలు చేసే దిశగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. పిల్లలు, పౌరుల భద్రతను కాపాడుతూ విశ్వసనీయ సమాచారాన్ని అందించడమే వారి ప్రధాన బాధ్యత అని ఆయన తేల్చిచెప్పారు.

## ఎన్సీఈఆర్టీ వివాదాస్పద పాఠ్యపుస్తకంపై సంపూర్ణ నిషేధం

దిల్లీ: న్యాయవ్యవస్థ గౌరవ, మర్యాదలను దెబ్బతీసేలా పాఠ్యపుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తమను తీవ్ర నిర్ఘాంతపరిచిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. దీనికి బాధ్యులెవరో తేల్చాల్సిన బాధ్యత సుప్రీంకోర్టు అధినేతగా తనపై ఉందని, లోతైన దర్యాప్తు జరగాల్సి ఉందని తెలిపారు. వారిని వదిలిపెట్టబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) ప్రచురించిన 8వ తరగతి సాంఘిక శాస్త్రం కొత్త పాఠ్యపుస్తకంపై సంపూర్ణ నిషేధం విధిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం ఆదేశాలిచ్చింది. 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చిన 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్'(వాల్యూమ్-2) పాఠ్యపుస్తకం ప్రతులన్నింటినీ వెంటనే జప్తు చేయాలని, డిజిటల్ వ్యాప్తినీ అడ్డుకోవాలని, ఏ రూపంలోనూ పునర్ముద్రించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. వివాదాస్పద పాఠ్యపుస్తకంపై విచారణను సుమోటోగా చేపట్టిన ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీ సభ్యులుగా ఉన్నారు. వివాదాస్పద అధ్యాయంలోని అంశాలను మారు శీర్షికలతో మరో రూపంలో లేదా ప్రత్యామ్నాయ విధానాల్లో ప్రచురించాలని యత్నించినా, వ్యాప్తిలోకి తీసుకొచ్చినా కోర్టు ధిక్కరణ చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ధర్మాసనం హెచ్చరించింది. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా పాఠ్యాంశాన్ని రూపొందించిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోరాదో వివరించాలని ఆదేశిస్తూ ఎన్సీఈఆర్టీ డైరెక్టర్, కేంద్ర విద్యాశాఖ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ బుధవారం ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానం... పాఠ్యపుస్తకంలో ఏయే అంశాలున్నాయో పునఃపరిశీలించకుండానే బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా, కోర్టును ధిక్కరించేలా ఉందని మండిపడింది. పాఠ్యపుస్తక రూపకల్పన, వివాదాస్పద అధ్యాయం చేర్చడానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాలు, ఎన్సీఈఆర్టీ సమావేశం వివరాలు, బాధ్యులైన కమిటీ సభ్యుల పేర్లు, అర్హతల సమాచారాన్ని అందజేయాలని ఆదేశించింది. పాఠ్యపుస్తకం అంశాన్ని బాధ్యతాయుతంగా, సకాలంలో తమ దృష్టికి తెచ్చిన మీడియాకు ధర్మాసనం కృతజ్ఞతలు తెలిపింది.

**ఆ పుస్తకాలను వెనక్కి తీసుకున్నాం: సొలిసిటర్ జనరల్**

కేంద్ర ప్రభుత్వం తరఫున గురువారం విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా భేషరతుగా క్షమాపణలు తెలిపారు. వివాదాస్పద పాఠ్యపుస్తకం ప్రతులు 32 మాత్రమే మార్కెట్‌లోకి వెళ్లాయని, వాటిని వెనక్కి రప్పించినట్లు ధర్మాసనానికి వివరించారు. మిగిలిన వాటిని పంపిణీచేయబోమన్నారు. వివాదాస్పద పాఠ్యపుస్తకంపై ఎన్సీఈఆర్టీ ఇప్పటికే క్షమాపణలు చెప్పింది. పాఠ్యపుస్తకాన్ని అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. బాధ్యులను గుర్తించే కసరత్తును చేపట్టింది.

**బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: ధర్మేంద్ర ప్రధాన్**

పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పూర్తి గౌరవం ఉందన్నారు.

**ఆరెస్సెస్ పాత్రపై విచారణ జరపాలి: కాంగ్రెస్**

పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం సరైనదేనని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనలో 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' (ఆరెస్సెస్) ప్రమేయంపై, సాగించిన కుట్రపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**న్యాయవ్యవస్థ కృషి ప్రస్తావనే లేదు**

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కుల పరిరక్షణకు న్యాయవ్యవస్థ చేస్తోన్న గణనీయమైన కృషిని పాఠ్యాంశంలో చేర్చనేలేదని ధర్మాసనం ఆక్షేపించింది. సామాన్యులకూ న్యాయాన్ని చేరువచేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు కానీ, సమాజ పరివర్తనలో న్యాయస్థానాల ప్రాధాన్యాన్ని కానీ పుస్తకంలో ప్రస్తావించనేలేదని తెలిపింది. 'న్యాయవ్యవస్థలోని అవినీతి'ని మాత్రమే పాఠ్యాంశం చేయడం దారుణమని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను, స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా రూపొందించిన ఈ పుస్తకం తీవ్రపరిణామాలకు కారణమవుతుందని హెచ్చరించింది. ఈ దుష్ప్రవర్తన... కోర్టుధిక్కరణ చట్టం-1971 పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థపై విమర్శలను అడ్డుకోవటం తమ ఉద్దేశం కాదంది. సరైన పాఠ్యాంశాలనే జాతీయ విద్యాప్రణాళికలో చేర్చాలని అభిప్రాయపడింది. తదుపరి విచారణ మార్చి 11న జరగనుంది. వాళ్లు తుపాకీ తూటా పేల్చారు. న్యాయవ్యవస్థ నెత్తురోడుతోంది. పాఠ్యపుస్తకంలోని విషయాలను ప్రాథమికంగా పరిశీలించి, ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ స్పందనతో కలిపి చూసినప్పుడు న్యాయవ్యవస్థ స్వతంత్రతను, స్వయంప్రతిపత్తిని దెబ్బతీసి, దాని గౌరవాన్ని మంటగలపడానికి ప్రణాళికాబద్ధమైన, ఉద్దేశపూర్వకమైన కుట్ర జరిగినట్లుగా కనిపిస్తోంది. ఇది న్యాయవ్యవస్థ పాలనా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.

## చొరబాటు దారులను తరిమేస్తాం



స్వర్ణసాగరం అరారియా

భారత నేల నుంచి ప్రతి చొరబాటుదారుడిని తరిమేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. వారిని కేవలం ఓటరు జాబితా నుంచే కాక.. భారత నేల నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో అసె ంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్ లోని సీమాంచల్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. బంగ్లాదేశ్--నేపాల్ సరిహద్దు వెంబడి బీహార్‌లోని కిషన్‌గంజ్, అరారియా, పూర్ని యా, కతిహార్ జిల్లాలతో కూడిన సీమాంచల్ ప్రాంతంలో షా మూడు రోజుల పర్యటనను ప్రారంభించారు. గురువారం అరారియాలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో సీమాంచల్ నుంచే చొరబాటుదారుల ఏరివేత ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి చొరబాటుదారుడిని తరిమికొడతామని నొక్కి చెప్పారు. చొరబాటుదారులు జాతీయ భద్రతకు ముప్పుగా ఆయన అభివర్ణించారు. బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచే జనాభాపరమైన చిక్కులు ఎదురవుతున్నాయని, జనాభా సమతుల్యతను, ఆయా ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వీడీ సావర్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఘన నివాళులర్పించారు. 'భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో యోధుడే కాదు.. నిర్భయమైన దేశ భక్తుడు కూడా. తన సాహిత్యంతో దేశంలో దేశ భక్తిని రగిలించారు. అంటరాని తనం నిర్మూలన, జాతీయ దృక్పథం కోసం సావర్కర్ అపారమైన కృషి చేశారు. సావర్కర్‌కు నా నివాళులు'అని అమిత్ షా పేర్కొన్నారు.

# పీఎంజే జువెల్స్ గ్రాండ్ ది వరల్డ్స్ బిగ్గెస్ట్ జ్యువలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం





**స్వర్ణసాగరం విజయవాడ**

నగరంలోని తాజ్ వివంతా హోటల్‌లో మూడు రోజుల పాటు జరిగే హాఫ్–శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను సినీ నటి లయ గురువారం ప్రారంభించారు. 1964లో స్థాపించబడిన వారసత్వ ఆభరణాల సంస్థ పీఎంజే జువెల్స్ ఈ జ్యువెలరీ ప్రదర్శనను ఈ నెల 26 నుండి 28 వరకు నిర్వహిస్తోంది. కాబోయే వధూవరులు, హాఫ్ శారీ వేడుకలు జరుపుకునే యువతులు, వివాహాలు, పండుగలకు సిద్ధమవుతున్న కుటుంబాల నుండి ఈ ప్రదర్శనకు భారీ స్పందన లభిస్తుందని భావిస్తున్నారు. ఇది నమ్మకం, సంప్రదాయం, కళానైపుణ్యంతో కూడిన పీఎంజే వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తోంది. నటి లయతో పాటు హైదర్ అలీ, స్టేట్ హెడ్ పీఎంజే జ్యువెల్స్ మోహన్ కృష్ణ, విజయవాడ స్టోర్ హెడ్, పలువురు వినియోగదారులు కలిసి గ్రాండ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌లో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించారు. ఆడపిల్లలు యవ్వనంలోకి అడుగుపెట్టే వేడుకకు నివాళిగా ఈ సేకరణను రూపొందించారు. పీఎంజే జువెల్స్ బ్రాండ్ అంబాసిడర్ సితార ఘట్టమనేని పేరు మీద రూపొందించిన ఈ కలెక్షన్ యువత, వారసత్వం, ఆశయాల కలయికగా నిలుస్తుంది. విశ్వం, దక్షిణ భారత ప్రకృతి నమూనాల నుండి ప్రేరణ పొందిన ఈ సితార కలెక్షన్, ప్రాచీన హస్తకళతో కూడిన క్లిష్టమైన డిజైన్లను కలిగి ఉంటుంది. ఇది హాఫ్ శారీ వేడుకను ఒక గర్వించదగ్గ సంప్రదాయ క్షణంగా మారుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రదర్శనలో డైమండ్ కలెక్షన్స్, రంగురాళ్ల కళాఖండాలు మరియు సంప్రదాయ పోల్కీ ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇవి భారతీయ కళానైపుణ్యంతో పాటు ఆధునిక హంగులను ప్రతిబింబిస్తాయి. వివాహాలు, పెళ్లికి ముందు, తర్వాత జరిగే వేడుకలు, అలాగే హాఫ్ శారీ ఫంక్షన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విభిన్న ఆభరణాలను కుటుంబ సభ్యులు ఒకే చోట తిలకించవచ్చు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నటి లయ మాట్లాడుతూ.. "పీఎంజే జువెల్స్ వారి హాఫ్–శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ ప్రదర్శనలో సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రారంభించడం నాకు నిజంగా చాలా ఆనందంగా ఉంది. ఈ అద్భుతమైన సితార కలెక్షన్ పాతకాలపు వారసత్వాన్ని, ఆధునిక సొబగులను మేళవించి ఆ వేడుక ప్రాముఖ్యతను చక్కగా ప్రతిబింబిస్తోంది. ఈ విశిష్టమైన వేడుక కోసం పీఎంజే జువెల్స్ ప్రత్యేకంగా ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయం. ఇక్కడ లభించే డిజైన్లు రాబోయే తరాలకు అమూల్యమైన ఆస్తులుగా నిలిచిపోతాయి" అని పేర్కొన్నారు. సందర్శకులు ఈ ప్రదర్శనలో ప్రత్యేక ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ప్రతి 3 లక్షల రూపాయల కొనుగోలుపై ఒక ఉచిత బంగారు నాణేన్ని అందిస్తూ, వారి వేడుకలను మరింత గుర్తుండిపోయేలా

# తప్పు ఒప్పుకోకుండా ఉపన్యాసాలా?

-మొదటిపేజీ తరువాయి

నిజమేనని ఒప్పుకున్నట్లైందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మేం అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేక దాటవేత ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. 'సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.. లేదంటే సమాధానం చెప్పలేం.. తర్వాత చెబుతామని ఒప్పుకోండి. ఇది రాజకీయ అంశం కాదు.. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం' అని తేల్చి చెప్పారు. చంద్రబాబుతో తనకున్న సన్నిహిత సంబంధాలతో రాయలసీమ లిఫ్ట్ పనులను నిలిపివేయించానని రేవంత్‌రెడ్డి పేర్కొనటంపై అధికారపక్షం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ ప్రాజెక్టు రాయలసీమకు ఎంత అవసరమో గుర్తించి ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎన్ని గొడవలు వచ్చినా పనులు చేపట్టామని గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్'పై గురువారం శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఇషాక్‌బాషా, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ 2014లో పూర్తయిందని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) ఆదేశాల మేరకు నిలిపివేశారని, ఆ పథకంలో 22.82 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు.

స్వప్రయోజనాల కోసం బాబు లాలూచీ..!

రాయలసీమకు ఎంతో అవసరమైన ఆ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా డిమాండ్ చేశారు. రాయలసీమ నీటి కష్టాలను తీర్చేందుకు వైఎస్ జగన్ ఆ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఆ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతోందని, రాయలసీమ వాసిగా దీనికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ఇషాక్ బాషా ప్రశ్నించారు.

స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి రాయలసీమకు హక్కుగా రావాల్సిన నీటిని ఆపడం న్యాయమా? దాన్ని పూర్తి చేస్తారా? లేక రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారా? అని ఇషాక్ బాషా ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరంలేదని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు నుంచి గత 20 ఏళ్లుగా నీటిని పూర్తిగా వాడుకోలేకపోయామన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రకటనను సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఖండించకపోవడం దారుణమన్నారు. ఎత్తిపోతల ప్రాజెక్టును కచ్చితంగా చేపట్టి రాయలసీమ ఎడారి కాకుండా కాపాడాలని కోరారు. రాజకీయ దృక్పథంతోనే ఆ ప్రాజెక్టును ఆపేశారని ప్రజలు నమ్ముతున్నారని, దానిపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని ఎమ్మెల్సీ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

**సమాధానం చెప్పకుండా అధికారపక్షం సుదీర్ఘ ప్రసంగాలు**

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు మాట్లాడుతున్న సమయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, రామానాయుడు, పయ్యావుల కేశవ్ ఎదురుదాడికి దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో 10.31 గంటలకు చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సభను వాయిదా వేశారు. అనంతరం 10.43 గంటలకు సభ పునఃప్రారంభమైన వెంటనే ప్రభుత్వం రెండో ప్రశ్నకు జవాబు చెప్పాలని సూచించడంపై ప్రతిపక్ష నేత బొత్స అభ్యంతరం తెలిపారు. మొదటి ప్రశ్నకు సరైన సమాధానం చెప్పకుండా రెండో ప్రశ్నకు ఎలా అనుమతిస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. మొదటి ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు వెల్‌లో నిల్చుని నిరసన తెలిపారు. తమ సభ్యులు అడిగిన ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పకుండా మంత్రులు సుదీర్ఘ ప్రసంగం చేస్తున్నారని బొత్స అభ్యంతరం తెలిపారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు వెల్‌లోకి చేరుకుని నినాదాలు చేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో మళ్లీ 10.48గంటలకు సభను రెండోసారి వాయిదా వేసిన చైర్మన్ మళ్లీ 11.03 గంటలకు తిరిగి ప్రారంభించారు.

లైన్‌మెన్‌ల నియామకంపై టీడీపీ సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు ప్రశ్నకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి బదులిచ్చిన అనంతరం గాలేరు––నగరి సుజల స్రవంతి, రాయలసీమ ప్రాజెక్టులపై ఎంవీ రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు బదులిచ్చారు. మంత్రి తాము అడిగిన దానికి కాకుండా ఏదో చెబుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. పోడియం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. చంద్రబాబు రాయలసీమ ద్రోహి అంటూ నినాదాలు చేశారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు వెల్‌లో నిల్చుని బిగ్గరగా కేకలు వేశారు. ఇలాంటి వ్యూహాలతో వస్తే సభను నడపలేమని చైర్మన్ మోషేన్‌రాజు అసహనం వ్యక్తం చేశారు. సభలో ఆందోళన నెలకొనడంతో కేవలం మూడు ప్రశ్నలకే సమాధానం రాగా మిగిలిన వాటిని డీమ్?డగా ప్రకటించిన చైర్మన్ మండలిని వాయిదా వేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తాను చెబితేనే చంద్రబాబు ఆపారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ సాక్షిగా వెల్లడించారు. అది నిజమా.. కాదా? ఈ పథకాన్ని ఎప్పటిలోగా ప్రారంభించి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సమాధానం చెప్పాలి. రేవంత్‌రెడ్డి బాధ్యత కలిగిన సీఎం పదవిలో ఉంటూ ఏపీ ముఖ్యమంత్రి పేరు చెప్పినప్పుడు ఇక్కడున్న ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు జవాబు చెప్పాలి. అలా కాకుండా రాజకీయ ఉపన్యాసాలు ఏమిటి? మీకు రాయలసీమకు నీరు రావడం ఇష్టం లేదు.. అందుకే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పింది వాస్తవం కాదని చెప్పడం లేదు..

## జగన్ టెంపుల్ రన్

**స్వర్ణసాగరం కడప**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వివాదం నేపథ్యంలో జగన్ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.జగన్ ఈ కార్యక్రమంలో పూర్తిగా హిందూ సంప్రదాయ పద్ధతిలో పాల్గొన్నారు. పంచె కట్టుకుని, సాంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక హోమంలో జగన్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వేద పండితులు నిర్వహించిన క్రతువుల్లో ఆయన చురుగ్గా పాలుపంచుకున్నారు. స్వామివారికి జరిగిన అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు.ఈ పర్యటన కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, బలమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో జరుగుతున్న ప్రచారం వల్ల వైసీపీకి హిందూ వ్యతిరేక ముద్ర పడే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో జగన్ ఆలయ కార్యక్రమాల్లో, హోమాల్లో పాల్గొనడం ద్వారా తాను హిందూ సంప్రదాయాలను గౌరవిస్తాననే సందేశాన్ని ప్రజల్లోకి పంపే ప్రయత్నం చేస్తున్నారు.అధికారంలో లేని సమయంలో సొంత నియోజకవర్గంలో పర్యటించడం, ఇలాంటి బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయి నాయకులకు, కార్యకర్తలకు జగన్ ధైర్యాన్ని ఇస్తున్నారు. ప్రజల్లో మమేకమవ్వడం ద్వారా పార్టీ బలాన్ని నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఆలయ కార్యక్రమం ముగిసిన తర్వాత జగన్ భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకుని 'ప్రజా దర్బార్' నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకోవడం ద్వారా, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఒకవైపు జగన్ ఆలయాల్లో పూజలు చేస్తుంటే, మరోవైపు అధికార పక్షం ఆయనపై విమర్శలు ఎక్కుపెడుతూనే ఉంది. ముఖ్యంగా తిరుమల అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చల నేపథ్యంలో, కేవలం విమర్శల నుండి తప్పించుకోవడానికే జగన్ ఇలాంటి భక్తి ముసుగు వేసుకుంటున్నారని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. అయితే, వైసీపీ శ్రేణులు మాత్రం జగన్ ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తారని, ఇది కేవలం నమ్మకానికి సంబంధించిన విషయమని వాదిస్తున్నారు.మొత్తానికి, వైఎస్ జగన్ పులివెందుల పర్యటన ఆయన రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా కనిపిస్తోంది. సంక్షోభ సమయాల్లో దైవ దర్శనం, ప్రజల చెంతకు చేరడం అనే పాత వ్యూహాన్ని ఆయన మళ్ళీ అమలు చేస్తున్నారు. ఈ పర్యటన వల్ల వైసీపీపై ఉన్న ప్రతికూలత తగ్గుతుందా లేదా అనేది భవిష్యత్తులో తేలనుంది.

## ఉద్యోగులపై క్రమశిక్షణ కేసుల పరిష్కారంలో ఇంత జాప్యమా?

-మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారాన్ని నిరంతరం (కంటిన్యూస్ మాండమస్) పర్యవేక్షించాలని నిర్ణయించింది. 2025 డిసెంబర్ 15వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న 5,424 క్రమశిక్షణ చర్యల కేసులను మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 6 నెలల్లో కేసులు పరిష్కారం కావాలని ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఆ గడువులోపు విచారణను ముగించకుంటే ఏం చేయాలన్న దానిపై స్పష్టతనివ్వకపోవడం వల్ల ఎలాంటి ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇకపై నాలుగు నెలలకొకసారి ఈ కేసుల పురోగతిని తమకు తెలియచేస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ ఇటీవల తీర్పు వెలువరించారు. తనపై రెండు అభియోగాలతో చేపట్టిన క్రమశిక్షణ చర్యల ప్రొసీడింగ్స్‌ను వీలైనంత త్వరగా ముగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఈఎస్ఐ ఆసుపత్రిలో స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న జి.రవికుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.

**5,424 క్రమశిక్షణ చర్యల కేసులు**

క్రమశిక్షణ చర్యల కేసుల్లో విచారణను ఎందుకు సకాలంలో ముగించడం లేదో చెప్పాలని ఈ వ్యాజ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని న్యాయమూర్తి ఆదేశించారు. కొత్త నియామకాలు, బదిలీలు, పదవీ విరమణలు, డేటా లభ్యత లోపం, ఫైళ్లు వివిధ కార్యాలయాల్లో ఉండడం, పదోన్నతుల వల్ల అధికార మార్పులు వంటి కారణాలతో క్రమశిక్షణ చర్యల కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని ప్రధాన కార్యదర్శి రాతపూర్వకంగా హైకోర్టుకు నివేదించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2025 డిసెంబర్ 15వ తేదీ నాటికి మొత్తం 5,75,613 మంది ఉద్యోగులు ఉంటే, 5,70,713 మంది ఉద్యోగుల వివరాలు మ్యాప్ అయ్యాయి. 5,424 క్రమశిక్షణ చర్యల కేసులు పలువురు ఉద్యోగులపై పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధికంగా హోంశాఖలో 1,558, రెవెన్యూ శాఖలో 854, రవాణా, రోడ్లు భవనాల శాఖలో 384, పురపాలక శాఖలో 366 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

**జీవించే హక్కును హరించడమే: హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

ఈ కేసుల విచారణలో జాప్యం రాజ్యాంగం ప్రసాదించిన గౌరవంగా జీవించే హక్కును హరిస్తోంది.

క్రమశిక్షణ చర్యల కేసులు ఓ కొలిక్కి రాకుండా ఏళ్ల తరబడి పేరుకుపోతుండటంతో న్యాయస్థానాల్లో పెద్ద సంఖ్యలో కేసులు దాఖలవుతున్నాయి.

ఇవి న్యాయవ్యవస్థపై మోయలేని భారాన్నిమోపడమే కాకుండా, ఉద్యోగులూ మానసిక వేదనకు గురవుతున్నారు.

ఉద్యోగి పదవీ విరమణ ప్రయోజనాలు చాలా సందర్భాల్లో అతనిపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ చర్యల కేసుతో ముడిపడి ఉంటాయి.

చార్జ్ మెమోలతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పిం చాలని, సీనియారిటీ పునరుద్ధరించాలని, జాప్యం ఉన్నందున క్రమశిక్షణ చర్యలను కొట్టేయాలని, పదవీ విరమణ ప్రయోజనాలు ఇప్పించాలని, అలాగే కోర్టు ధిక్కార చర్యలు చేపట్టాలని.. ఇలా పలు అంశాలపై పెద్ద సంఖ్యలో పిటిషన్లు దాఖలవుతున్నాయి.

క్రమశిక్షణ చర్యల కేసుల్లో విచారణను త్వరగా ముగించడమన్నది కేవలం ఆ ఉద్యోగి హక్కు మాత్రమే కాదు. సంబంధిత శాఖకు సైతం ఆ హక్కు ఉంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్పు చేసిన ఉద్యోగులను శిక్షించి, నిజాయితీపరులైన అధికారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## క్షేత్రస్థాయికి వెళ్లండి

-మొదటిపేజీ తరువాయి

ముందస్తు పర్యవేక్షణ, తనిఖీలు చేసి ఉంటే సమస్య వచ్చేది కాదు' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం: శ్రీకాకుళం కలెక్టర్**

రెండు ఘటనల్లో ప్రస్తుత పరిస్థితులను శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులు వివరించారు. 'శ్రీకాకుళంలో 129 డయేరియా కేసులు నమోదయ్యాయి. 107 మందికి చికిత్స అందిస్తున్నాం. పైపుల ద్వారా నీటి సరఫరాను నిలిపేసి ట్యాంకర్లతో అందిస్తున్నాం. నాలుగు ఇంజినీరింగ్ బృందాలు 40 లీకులను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాయి. విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌లు రప్పిస్తున్నాం. ప్రభావిత ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నాం. రిమ్స్, కిమ్స్, శ్రీకాకుళం జెమ్స్‌లో ప్రత్యేక వార్డుల్లో చికిత్స అందిస్తున్నాం. నెఫ్రాలజీ నిపుణులు, ఇతర వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారు. డయేరియా వ్యాప్తికి కారణంపై విచారణ చేస్తున్నాం. ఇంటింటి సర్వే నిర్వహించి శానిటేషన్ కిట్‌లు అందిస్తున్నాం' అని శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వివరించారు. 'స్థానికులు నీళ్లట్యాంకులు శుభ్రం చేయకపోవడం, పైపులైన్లు కాలువలు క్రాస్ అవ్వడంతో పాటు వాటర్ ప్రెజర్ లేదని మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడంతో కలుషిత నీరు ఇళ్లకు చేరింది' అని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**నిపుణులతో వైద్యసేవలు: తూర్పుగోదావరి కలెక్టర్**

కల్తీ పాల ఘటన, బాధితులకు అందిస్తున్న చికిత్సలపై ముఖ్యమంత్రికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. 'పాల కల్తీ కారణంగా ఐదుగురు మృతిచెందారు. మరో 15మంది చికిత్స పొందుతున్నారు. చౌడేశ్వరినగర్, స్వరూపనగర్‌లో తొమ్మిది వైద్యబృందాలను ఏర్పాటుచేశాం. 315 మంది నుంచి రక్తనమూనాలు సేకరించి విశ్లేషిస్తున్నాం. కల్తీ పాలు తాగిన 957 మందిని రోజూ పరీక్షిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థికసాయం అందించాం. నిందితుడైన పాల సరఫరాదారు అడ్డాల గణేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదుచేసి కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. 8 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. నిపుణులైన వైద్యులతో చికిత్సలు అందిస్తున్నాం. మిగిలిన ప్రాణాలు కాపాడేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నాం' అని కలెక్టర్ సీఎంకు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు.

## గ్రేటర్ విశాఖపై గురి

**స్వర్ణసాగరం విశాఖపట్టణం**

సాధారణంగా ఉత్తరాంధ్ర అంటే తెలుగుదేశం పార్టీ అధిపత్యముంటుంది. ఒకటి రెండు సార్లు తప్పించి ఆ పార్టీదే హవా. విశాఖ నగరం గురించి చెప్పనవసరం లేదు. తెలుగుదేశం పార్టీకి ఆ నగరం కంచుకోట. కానీ ఒక విషయంలో మాత్రం తీరని లోటు. గ్రేటర్ విశాఖపట్నం మాత్రం ఆ పార్టీకి చిక్కలేదు. అప్పుడెప్పుడో ఐదేళ్లపాటు మాత్రం ఆ పార్టీ గ్రేటర్ విశాఖ ను ఏలింది. కానీ తరువాత మాత్రం చిక్కలేదు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని స్వాధీనం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిచి గ్రేటర్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తోంది. అయితే టిడిపి తో పాటు మిత్రపక్షాలైన జనసేన, బిజెపి సైతం విశాఖపట్నం పీఠాన్ని ఆశిస్తున్నాయి. ఆ దిశగా పావులు కదుపుతున్నాయి.రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ విశాఖపట్నం. 98 డివిజన్లతో గ్రేటర్ విశాఖ ఉంది. అయితే శివారు ప్రాంతాలను కలుపుతూ 150 డివిజన్లుగా మార్చాలన్న ఆలోచన ఉంది. ముఖ్యంగా భీమిలి, అనకాపల్లిలోని గ్రామీణ మండలాలను కూడా కలుపుతారని ఎప్పటినుంచో టాక్ ఉంది. ఇవన్నీ జీవీఎంసీలో కలిస్తే మరో 25 డివిజన్లు పెరుగుతాయి. జీవీఎంసీని 150 వార్డులుగా పెంచాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అయితే ఈ డివిజన్ల చేర్పుల ప్రక్రియ అంత ఈజీగా తేలేలా లేదు. మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.ఇటీవల అవిశ్వాసం పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవిని అందుకుంది టిడిపి. మరోసారి ఆ పదవిని చేజిక్కించుకోవడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు జీవీఎంసీ మేయర్ పీఠం కోసం కూటమిలో అప్పుడే చర్చ ప్రారంభం అయింది. విశాఖ తొలి మేయర్ పీఠం బిజెపి దక్కించుకుంది.

# ఆశలు సజీవం..

# జింబాబ్వేపై భారత్ భారీ విజయం

సమిష్టిగా బాదిన బ్యాటర్లు

అభిషేక్, హార్దిక్ అర్ధ శతకాలు

బెన్నెట్ పోరాటం వృథా



చెన్నై: పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు జూలు విదిల్చింది. సెమీస్ రేసులో నిలవాలంటే భారీ విజయం అవసరమైన వేళ.. చెన్నైలో జరిగిన గ్రూప్–1 సూపర్–8 మ్యాచ్‌లో జింబాబ్వేను 72 పరుగుల తేడాతో ఓడించి ఆ ఆశలను సజీవంగా ఉంచుకుంది. బ్యాటర్లు సమిష్టిగా బాదడంతో ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా.. 20 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల రికార్డు స్కోరు చేసింది.

అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 50 నాటౌట్, 4 సిక్స్‌లు), తిలక్ వర్మ (16 బంతుల్లో 44 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) వీరవిహారం సృష్టించారు. రికార్డు ఛేదనలో జింబాబ్వే.. బ్రియాన్ బెన్నెట్ (58 బంతుల్లో 93 నాటౌట్, 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) పోరాటంతో 20 ఓవర్లకు 184/6 రన్స్ చేసింది. సికందర్ రజా (21 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అతడికి అండగా నిలిచాడు. బ్యాట్‌తో సత్తాచాటిన టీమ్ఇండియా.. బంతితో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడింది.

బెన్నెట్ పోరాటం

రికార్డు ఛేదనలో మెరుపులేమీ లేకపోయినా జింబాబ్వే బ్యాటర్లను ఔట్ చేసేందుకు భారత బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. బుమ్రాతో పాటు స్పిన్నర్లు వరుణ్, అక్షర్ సైతం తీవ్రంగా నిరాశపరిచారు. పవర్ ప్లేలో ఆ జట్టు వికెట్లేమీ కోల్పోకుండా పట్టుదలగా ఆడింది. 2 సిక్స్‌లు కొట్టిన మరుమాని (20), బెన్నెట్ తొలి వికెట్‌కు 44 రన్స్ జోడించారు. పవర్ ప్లే తర్వాత అక్షర్.. మరుమానిని బోల్తా కొట్టించి తొలి వికెట్ పడగొట్టాడు. కానీ అతడే వేసిన 9వ ఓవర్లో బెన్నెట్.. 6, 4, 6తో 19 రన్స్ రాబట్టాడు.

వరుణ్ తన రెండో ఓవర్లో మైయర్స్ (6)ను వెనక్కి పంపాడు. అయితే బెన్నెట్.. బుమ్రా ఓవర్లో సిక్స్‌తో టోర్నీలో మూడో హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. ఇక అక్కడ్నుంచి రజా అండతో భారత బౌలర్లను ఆటాడుకున్నాడు. దూబె ఓవర్లో 6, 4, 4, 6తో ఏకంగా 26 రన్స్ వచ్చాయి. రజా, బెన్నెట్ మూడో వికెట్‌కు 72 రన్స్ జోడించి ఆ జట్టును భారీ ఓటమి నుంచి తప్పించారు. బెన్నెట్ ఆఖర్లో 3 పరుగుల తేడాతో సెంచరీని కోల్పోయాడు.

ఎవ్వరూ తగ్గలే..

తప్పక గెలవాల్సిన మ్యాచ్ అవడంతో క్రీజులోకి వచ్చిన భారత బ్యాటర్లందరూ దూకుడుగానే ఆడారు. ఎక్కువసేపు క్రీజులో లేకున్నా రెండు భారీ సిక్స్‌లు, ఓ బౌండరీతో శాంసన్ (24) ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించాడు. తన శైలికి భిన్నంగా ఆరంభంలో ఆచితూచి ఆడిన అభిషేక్.. శాంసన్ నిష్క్రమణ తర్వాత బ్యాట్‌కు పనిచెప్పాడు. ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 38, 4 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 72 రన్స్ జతచేశాడు. బెన్నెట్ 9వ ఓవర్ రెండో బంతికి లాంగాన్ మీదుగా అభిషేక్ కొట్టిన సిక్స్‌తో టీమ్ఇండియా వంద పరుగుల మైలురాయిని అందుకుంది. రజా ఓవర్లో సింగిల్‌తో ఈ టోర్నీలో అతడు తొలి అర్ధ శతకాన్ని అందుకున్నాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న ఇషాన్.. రజా ఓవర్లో 4,6 బాదినా నాలుగో బంతికి గరవకు క్యాచ్ ఇచ్చాడు. వస్తూనే బౌండరీతో పరుగుల వేటను మొదలెట్టిన సూర్య (13 బంతుల్లో 33, ఫోర్లు 3 ఫోర్లు, 2 సిక్స్‌లు).. మపోస ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. కానీ అదే ఓవర్లో ఐదో బంతికి లాంగాన్‌లో అభిషేక్ ఇచ్చిన క్యాచ్‌ను రజా ఒడిసిపట్టుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో సూర్య నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన తిలక్‌తో కలిసి హార్దిక్ జింబాబ్వే బౌలర్లను ఆటాడుకున్నారు. 15 ఓవర్లకే 176/4తో ఉన్న టీమ్ఇండియా.. ఆఖరి ఐదు ఓవర్లలో 80 రన్స్ రాబట్టింది.

సెమీస్ రేసు ఇలా..

ఈ విజయంతో గ్రూప్–1 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌తో కలిసి 2 పాయింట్లతో భారత్ సమంగా ఉన్నా నెట్ రేట్ విషయంలో విండీస్(ం1.791) టీమ్ఇండియా (–0.100) కంటే మెరుగ్గా ఉండి రెండో స్థానంలో నిలిచింది. రెండు ఓటములతో జింబాబ్వే టోర్నీ నుంచి నిష్క్రమించగా దక్షిణాఫ్రికా సెమీస్‌కు అర్హత సాధించింది. వచ్చే ఆదివారం వెస్టిండీస్‌తో జరుగబోయే మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారు గ్రూప్–1 నుంచి సెమీస్‌కు అర్హత సాధిస్తారు. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రైద్దతే మాత్రం అప్పుడు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. 2 ఈ మెగా టోర్నీ చరిత్రలో ఇదే రెండో అత్యుత్తమ స్కోరు. మొదటి స్థానంలో శ్రీలంక (2007లో కెన్యాపై 260/6) ఉంది.

సంక్షిప్త స్కోర్లు

భారత్: 20 ఓవర్లకు 256/4 (అభిషేక్ 55, హార్దిక్ 50లి, రజా 1/29, మపోస 1/40);

జింబాబ్వే: 20 ఓవర్లకు 184/6 (బెన్నెట్ 97లి, రజా 31, అర్ష్‌దీప్ 3/24, అక్షర్ 1/35)

## స్పోర్ట్స్

### సెమీస్‌లో సఫారీలు..

### వెస్టిండీస్‌పై భారీ విజయం..

### మార్క్మ్ కెప్టెన్ ఇన్నింగ్స్



అహ్మదాబాద్: పొట్టి ప్రపంచకప్‌లో టైటిలే లక్ష్యంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా అపజయమన్నదే లేకుండా సాగుతున్నది. గ్రూప్–1లో భాగంగా అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరిగిన సూపర్–8 మ్యాచ్‌లో ఆ జట్టు.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా సారథి ఎయిడెన్ మార్క్మ్ (46 బంతుల్లో 82 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు క్వింటన్ డికాక్ (24 బంతుల్లో 47, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), రియాన్ రికెల్టన్ (28 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులతో 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఊదేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు.. లుంగి ఎంగిడి (3/30), రబాడా (2/22), బాష్ (2/31) ధాటికి 83 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయినా లోయరార్డర్‌లో రొమారియా షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), జేసన్ హోల్డర్ (31 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆదుకోవడంతో 176/8 రన్స్ చేసింది. మార్క్మ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

ఓపెనర్ల దంచుడు

బౌండరీతో ఛేదనను ప్రారంభించిన సఫారీల విజయం పవర్ ప్లేలోనే దాదాపుగా ఖాయమైంది. మార్క్మ్ తొలి బంతి నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా క్రీజులో కుదురుకున్నాక డికాక్ కూడా అదే బాటలో నడిచాడు. జోసెఫ్ 6వ ఓవర్లో అతడు.. 6, 4, 6తో అలరించాడు. మోటీ ఓవర్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఛేజ్ 8వ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. చివరి బంతికి హోల్డర్ చేతికి చిక్కడంతో 95 పరుగుల వద్ద సఫారీలు తొలి వికెట్ కోల్పోయారు. మోటీ ఓవర్లో సింగిల్‌తో 27 బంతుల్లోనే మార్క్మ్ ఈ టోర్నీలో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఛేజ్ ఓవర్లో మార్క్మ్ రెండు, రికెల్టన్ ఒక సిక్స్ బాదడంతో లక్ష్యానికి చేరువైన ఆ జట్టు.. హోల్డర్ 17వ ఓవర్లో బౌండరీతో ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది.

లోయరార్డర్ ఆదుకోవడంతో..

ఎంగిడి, రబాడా ధాటికి విండీస్ టాపార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. హోప్ (16), కింగ్ (21), హెట్‌మెయర్ (2), పావెల్ (9), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12) దారుణంగా నిరాశపరిచారు. 10.2 ఓవర్లలో 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్.. పోరాడగలిగే స్కోరు చేసిందంటే అది హోల్డర్, షెఫర్డ్ చలవే. ఈ ఇద్దరూ సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి 8వ వికెట్‌కు 57 బంతుల్లోనే 89 రన్స్ జోడించారు.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 20 ఓవర్లకు 176/8 (షెఫర్డ్ 52లి, హోల్డర్ 49, ఎంగిడి 3/30, బాష్ 2/31);

దక్షిణాఫ్రికా: 16.1 ఓవర్లకు 177/1 (మార్క్మ్ 82లి, డికాక్ 47, ఛేజ్ 1/46)

## బిజినెస్

### టీసీఎస్ ఏఐకి భయపడదు




దేశీయ ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కృత్రిమ మేధస్సు (ఏఐ)కి భయపడదని కంపెనీ సీఈఓ కె కృతివాసన్ అన్నారు. కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఏఐ కారణంగా టీసీఎస్ ప్రస్తుత ఆదాయంలో కొంత తగ్గినప్పటికీ ఏఐ టూల్స్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఐ కారణంగా జరిగే మార్పుల కోసం సిద్ధంగా ఉన్నామని, కంపెనీ విధానాల్లోనూ మార్పు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులలో ఏఐని ఉపయోగించమని ఉద్యోగులకు చెబుతున్నాం, దీనివల్ల కంపెనీకి స్వల్పకాలంలో ఆదాయం తగ్గినా సరే ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కంపెనీలో మొత్తం 6 లక్షలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. వారంతా ఏఐ స్కిల్స్ కలిగి ఉండాలని ఆశిస్తున్నాం. యువ ఉద్యోగులతో పోలిస్తే, సీనియర్లు ఏఐని అలవర్చుకోవడం వెనుకబడ్డారని గుర్తించాం. కొత్త టెక్నాలజీ విషయంలో ఉద్యోగాలు పోతాయనే చర్చకు భయపడట్లేదు, దీన్ని అధిగమించేందుకు ఉద్యోగులు కూడా కొంత కష్ట పడాలని కోరుకుంటున్నామని వివరించారు. ఏఐని ఉపయోగించడం అంటే ఓపెన్‌ఏఈకి చెందిన చాట్‌జీపీటీ లాంటి ప్లాట్‌ఫామ్‌లకు సాధారణ ప్రాంప్ట్‌లను ఇవ్వడం మాత్రమే కాదు, దాంతో ఉపయోగపడే పరిష్కారాలను సాధించడం కూడా అని ఆయన పేర్కొన్నారు.

### తగ్గిన బంగారం ధరలు

ఇటీవల కాలంలో బంగారం ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ ఫిబ్రవరి నెల నుంచి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గోల్డ్ ప్రియులు ధరలు తగ్గుతాయేమో అని ఎదురుచూశారు. కానీ వారికి నిరాశే మిగిలింది. ఇవాళ(ఫిబ్రవరి 26) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తుంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర పై రూ.210 తగ్గి రూ.1,61,680గా ఉంది. ఇక ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర పై రూ.200 పతనమై రూ.1,48,200కు చేరింది. ఇక వెండి (రాతిశ్రీలవతీ) ధరలు నిన్నటి ధరలతో పోల్చితే స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర నేడు(గురువారం) రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది.

### మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ

### రూ. 3,716 కోట్ల ముంబై ఇల్లు అటాచ్



రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి సంబంధించి మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ముంబైలోని పాల్‌హిల్ ప్రాంతంలో ఉన్న రూ.3,716.83 కోట్ల విలువైన 17 అంతస్తుల నివాసం 'అబోడ్'ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ కేసులో అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ దాదాపు రూ.15,700 కోట్లకు పెరిగింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కంపెనీలు రూ. 40 వేల కోట్లకుపైన బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా జరిగిన జప్తు రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్)తో సంబంధం ఉన్న కేసులో భాగంగా జరిగింది. కాగా, నేడు(ఫిబ్రవరి 26) అనిల్ అంబానీ మరోసారి ఢిల్లీలో ఈడీ విచారణకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసు కింద అనిల్ అంబానీ స్టేట్‌మెంట్ నమోదు చేసేందుకు 2025, ఆగస్టులో ఆయన మొదటిసారిగా ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు.

# ఐడీఎఫ్‌సీ బ్యాంక్ ఫ్రాడ్ వ్యవహారంలో మాజీ మేనేజరే కీలక సూత్రధారి




ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో జరిగిన రూ. 590 కోట్ల భారీ మోసంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకు చండీగఢ్ బ్రాంచ్‌లో జరిగిన ఈ ఫ్రాడ్ వెనుక మాజీ బ్రాంచ్ మేనేజర్ హస్తం ఉందని, హర్యానా ప్రభుత్వ విభాగాల ఖాతాల నుంచి నిధులు మాజీ మేనేజర్ భార్య, బావమరిది నడుపు తున్న కంపెనీకి చెందిన ఖాతాలోకి మళ్లించారనేగ్భ్రాంతి కరమైన వివరాలు దర్యాప్తులో తేలాయి. హర్యానా అవినీతి నిరోధక విభాగం ఈ కేసులో ఇప్పటివరకు మాజీ బ్రాంచ్ మేనేజర్ రిభవ్ రిషి, బ్యాంకు మాజీ రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, రిభవ్ భార్య స్వాతి సింగ్లా, ఆమె సోదరుడు అభిషేక్ సింగ్లాలను అరెస్టు చేసింది. ఈ మొత్తం వ్యవహారంలో బ్యాంకు మాజీ మేనేజరే సూత్రధారి అని అధికారులు గుర్తించారు. బ్యాంకు కార్యకలాపాల్లో అవకతవకలు సృష్టించి ప్రభుత్వ నిధులను అతడు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు స్పష్టమైంది. అవినీతి నిరోధక విభాగం డైరెక్టర్ జనరల్ ఎఎస్ చావ్లా మాట్లాడుతూ.. రిభవ్, అభయ్ ఈ కేసులో ప్రధాన నిందితులు. వారిద్దరూ ఆరు నెలల క్రితమే ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు నుంచి తమ ఉద్యోగాలను వీడారని చెప్పారు. రిభవ్ రిషి ప్రస్తుతం ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. 2025, సెప్టెంబర్‌లో హర్యానా ముఖ్యమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన పథకానికి సంబంధించిన నిధుల జమ కోసం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుతో పాటు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఆ రాష్ట్ర అధికారులు రెండు అకౌంట్లు తెరిచారు. మొదట్లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులు రూ. 50 కోట్లను, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రూ. 25 కోట్లు డిపాజిట్ చేశారు. ఆ తర్వాతే బ్రాంచ్ మేనేజర్‌గా ఉన్న రిభవ్ రిషి, రిలేషన్‌షిప్ మేనేజర్ అభయ్, హర్యానా ప్రభుత్వ శాఖ ఖాతాలను దుర్వినియోగం చేశారు. అనధికార లావాదేవీలు నిర్వహించి, సరైన అనుమతి లేకుండా రికార్డులను తారుమారు చేశారు. పెద్ద మొత్తంలో అంటే దాదాపు రూ. 300 కోట్లు ప్రభుత్వానికి చెందినన ఖాతాల నుంచి వీరు స్వస్తిక్ దేశ్ ప్రాజెక్ట్స్ అనే ప్రైవేట్ కంపెనీకి బదిలీ చేశారు. ఈ కంపెనీ రిభవ్ భార్య, ఆమె సోదరుడికి చెందినదని సమాచారం. అక్కడి నుంచి, డబ్బును ఇతర షెల్ కంపెనీలకు తరలించారు. దీనివల్లే ఈ ఫ్రాడ్‌ను వెంటనే గుర్తించడం కష్టమైంది. అయితే, ప్రభుత్వ పథకానికి సంబంధించిన నిధుల వినియోగంపై హర్యానా రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో ఈ బ్యాంకుల్లోని అకౌంట్లను క్లోజ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఖాతాల్లోని సొమ్మును వడ్డీతో కలిపి బదిలీ చేయాలని బ్యాంకులకు లేఖలు పంపారు. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అకౌంట్లోని సొమ్మును హర్యానా ప్రభుత్వానికి బదిలీ చేసి, ఆ అకౌంట్‌ను క్లోజ్ చేశారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాత్రం ప్రక్రియను ఆలస్యం చేసింది. దీనిపై బ్యాంకు నుంచి సరైన స్పందన లేకపోవడం విచారణ కమిటీ వేయగా, వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నిందితులు సొమ్మునంతా షెల్ కంపెనీలకు ట్రాన్స్‌ఫర్ చేశారని తేలింది. బ్యాంకులో జరిగిన నిర్వహణా లోపాలతో అనుమానం ఉన్న లావాదేవీలను పరిశీలించడంతో, ప్రభుత్వ అకౌంట్లలోని మొత్తం రూ. 590 కోట్ల వరకు నిధులను దారి మళ్లించారనే విషయం బయటపడింది.

## మారని ట్రంప్ తీరు.. సోలార్ ప్యానెల్స్‌పై 126 శాతం టారిఫ్



ఇటీవలే ఇండియా–యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని గురించి ఇరుదేశాలు అధికారిక ప్రకటన కూడా చేశాయి. అయితే, భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు మాత్రం మారడంలేదు.తాజాగా మరోసారి భారీ టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం దిగుమతి సుంకాల్ని విధిస్తున్నట్లు వెల్లడించారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా ఈ స్థాయి రేటు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సోలార్ తయారీ రంగంలో అన్యాయమైన పద్ధతిలో సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికా స్థానిక తయారీదారులు నష్టపోతున్నారని అమెరికా వాణిజ్య విభాగం చెబుతోంది. సులభంగా చెప్పాలంటే, భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్యానెల్స్ ధరలు, అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని అర్థం. అందుకే అమెరికా భారత సోలార్ ప్యానెల్స్‌పై భారీ టారిఫ్ విధించింది. మనదేశంతో పాటు మరో రెండు దేశాలపైనా ట్రంప్ టారిఫ్ విధించారు. ఇండోనేసియా సోలార్ ఉత్పత్తులపై 143 శాతం, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే మన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడింది. దీనివల్ల బుధవారం స్టాక్ మార్కెట్లలో సోలార్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా వారీ ఎనర్జీస్ 11 శాతం, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, విక్రమ్ సోలార్ లిమిటెడ్ ఒక్కోటి 6 శాతం, సోలెక్స్ ఎనర్జీ లిమిటెడ్ 8 శాతం, వెబ్‌సోల్ ఎనర్జీ

# పండ్లలో పోషక విలువలు ఫ్రూట్స్ డే సందర్భంగావక్తలు





బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో గురువారం "ఫ్రూట్ డే" సందర్భంగా. విద్యార్థులు వివిధ రకాల పండ్లను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ డి .పి. శ్రీహర్ష . దంత వైద్యులు (. శ్రీ హర్ష డెంటల్ క్లినిక్ బుచ్చిరెడ్డిపాలెం). ఈ పాఠశాల పూర్వ విద్యార్థి పాల్గొని విద్యార్థులకు పండ్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రకృతి ప్రసాదించిన అతి ముఖ్యమైన వస్తువు మానవులకు పండ్లని వివిధ ఋతువులలో వివిధ రకాల పండ్లు లభించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. చిన్నారులకు ఏ పండు తింటే మనకు ఆరోగ్యం బలం చేకూరుతాయో అనే విషయాలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పండ్లకు సంబంధించిన రైమ్స్ ని చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్,. శైలజ మేడం ప్రిన్సిపాల్ సురేఖ విజయలక్ష్మి రాజేశ్వరి గిరిజ మాధవి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ ఉద్యమ సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ

## కార్యక్రమంలో జనసేన నాయకులు

## పవన్ కళ్యాణ్ ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా



ఐరాల, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26

యాదమరి మండల కేంద్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జనసేన పార్టీ యాదమరి మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీ శివయ్య మాట్లాడుతూ, జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గంలోని యాదమరి మండల కేంద్రంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడినట్లు పేర్కొన్నారు.ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి జనసేన కార్యకర్త అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసాను అందించే ఒక విశ్వసనీయ కార్యక్రమమే ఈ ఉద్యమి సభ్యత్వమని వివరించారు. జనసేన పార్టీని మరియు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వాన్ని స్వీకరించాలని సూచించారు. సభ్యత్వం పొందడం అనేది జనసేన పార్టీకి మనం అందించే నైతిక మద్దతు మరియు భరోసా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య , యాదమరి మండల ఉపాధ్యక్షులు ఢిల్లీ సుల్తాన్, యాదమరి పీఏసీఎస్ డైరెక్టర్ డి. ప్రభాకర్, మండల కార్యదర్శులు భరణి, ప్రభాకర్, ఐరాల మండల అధ్యక్షులు కే. పురుషోత్తం, సీనియర్ నాయకులు మహేష్ స్వేరో, బంగారుపాళ్యం మండల ప్రధాన కార్యదర్శులు పవన్ కుమార్, కిషోర్, కిరణ్, జనసేన పార్టీ సోషల్ ఇన్ఫ్లుయెన్సర్ తేజ, నాయకులు అజిత్, రమేష్, లాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# చౌకదుకాణాలపై ఆకస్మిక తనిఖీలు తాసిల్దార్ ఎం శ్రీనివాసులు



స్వర్ణ సగరం డక్కిలి ( ఫిబ్రవరి 26)

తిరుపతి జిల్లా డక్కిలి మండలం వినియోగదారులకు ప్రభుత్వ నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని డక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని నాయుడుపాళెం, డక్కిలి గ్రామాల్లోని పలు చౌకదుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా సరుకుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ పట్టికలు, ఈ–పోస్ యంత్రాల వినియోగాన్ని పరిశీలించారు. తూకాలు సరిగా ఉన్నాయా లేదా అన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. కొందరు డీలర్లు నిబంధనలు పాటించకపోతే సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అర్హులైన రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పూర్తి స్థాయిలో అందించాలని ఆదేశించారు. తూకాల్లో తేడాలు, సరుకుల కొరత, అక్రమ వసూళ్లు వంటి ఫిర్యాదులు వస్తే లైసెన్సు రద్దు సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న బియ్యం, పప్పులు, చక్కెర తదితర సరుకులు లబ్ధిదారులకు పూర్తిగా చేరేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినియోగదారులు కూడా తమకు అందిన సరుకులను చెక్ చేసుకుని ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు.అనంతరం డక్కిలిలోని వెంకటేశ్వర రైసుమిల్లును కూడా తనిఖీ చేశారు. మిల్లులో రికార్డులు, నిల్వలు, ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే మిల్లును నిర్వహించాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలనలో జాయింట్ కలెక్టర్..

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26:



గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ పరిశ్రమ తీసుకువస్తారని గత పలు సమావేశాల్లో ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ క్రమంలో అధి కార యంత్రాంగం పరిశ్రమలు ఏర్పాటు అనువైన భూమిని గుర్తించడానికి సహాయత్త మైంది. అందులో భాగంగా గురువారం మండలంలోని దీర్ఘటివ్ కనకాపురం రెవెన్యూ లెక్క ఉన్న ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొని అనువైన భూములను పరిశీలన చేశారు. . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై,సర్వేయర్ సురేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పదులు కనిపిస్తే 100కి ఫోన్ చేయండి

## - సీఐ ఎస్ జయచంద్ర

## బస్టాండ్లో ప్రయాణికుల్లో అవగాహన..పెంచిన పట్టణ పోలీసులు



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26

రేణిగుంట బస్టాండ్ కూడలిలో సీఐ ఎస్ జయచంద్ర నేరాల నియంత్రణలో భాగంగా తమ సిబ్బందితో ప్రయాణికులకు మెరుపు తనిఖీలు చేశారు. రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ లో పోలీసుల భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ సీఐ జయచంద్ర ప్రయాణికులతో నేరుగా ముచ్చట్టించి గొలుసు దొంగతనాలు సెల్ ఫోన్ స్నాచింగ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మహిళల రక్షణకు సూచించారు, మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కు పాదం మోపుతామని సీఐ తెలిపారు. ప్రయాణాల్లో నగదు బంగారం ఆభరణాలు మొబైల్ ఫోన్లో పట్ల అప్రమత్తత అవసరమని, రద్దీ ప్రాంతాల్లో ఫోన్ల భద్రతపై ప్రయాణికులకు దిశా నిర్దేశం చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# "ఉద్యమి" ద్వారాయువతలోరాజకీయ ఆసక్తి

## జనసేన ఉద్యమం సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా బొబ్బేపల్లి



వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

జనసేన పార్టీ తలపెట్టిన ఉజ్జమి సభ్యత్వం ద్వారా యువతలో రాజకీయ ఆసక్తి పెరిగి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తారని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ముత్తుకూరు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమ సభ్యత్వ ప్రాధాన్యతను తెలిపారు. నియోజకవర్గంలోని 117 గ్రామపంచాయతీ చెల్లెలు జనసేన పార్టీ వీర మహిళలు జనసైనికులు జనసేన నాయకులు పార్టీ మద్దతు దారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రహీం బోలా అశోక్ కావలి మస్తాన్ దగ్గరు సుమన్ పల్లాల శీను వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి మేకల వెంకయ్య చిన్న కరణం ఏడుకొండలు సాయి కృష్ణ పోలిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# సాయినాథునికి ప్రత్యేక పూజలు

## ఉభయకర్తగా సగినాల అంకమ్మ



స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 26:

మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణకర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడా హారతి సాయినాథుని మేల్కొల్పి కాగడా హారతితో పూజలను ప్రారంభించారు. ఆలయ శాశ్విత నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకాలు, హారతులు పట్టి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మానమాల గ్రామానికి చెందిన సగినాల అంకమ్మ ఉభయకర్తగా వ్యవహరించి 230 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతితో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# కాకువారిపాలెం ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన డైట్ లెక్చరర్ కోట శ్రీనివాసులు



కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 26

చిల్లకూరు మండలం కాకువారిపాలెం ప్రాథమిక పాఠశాలను డైట్ లెక్చరర్ కోట శ్రీనివాసులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంను టీచర్ కృష్ణవేణి ఒక్కరే అయినప్పటికీ సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని జాదూపితారాను ఉపయోగించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందిస్తున్నారని ప్రశంసించారు.తాను చదివిన పాఠశాలకి పరిశీలన అధికారిగా రావడం చాలా ఆనందంగా ఉందని తన తండ్రి అయిన కోట సుబ్రహ్మణ్యం పేరుతో చదువులో చురుకుగా ఉన్న విద్యార్థులందరికీ బహుమతులను ప్రధానం చేస్తూ విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనాథుని సేవలో ఏపీ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ లీలా కృష్ణ



కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న లీలా కృష్ణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నీ దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ లీలా కృష్ణ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ కార్యక్రమంలో డీఈఓ సాగర్ బాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శివ ప్రసాద్, సూపర్డెంట్ వాసు, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, తవణంపల్లి మండల అధ్యక్షుడు శివ, బంగారుపాళ్యం ఉపాధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ఐరాల మండలం ప్రధాన కార్యదర్శి పసుపులేటి తులసి, తదితరులు ఉన్నారు.

# స్వామి వారి నిత్య అన్నదానం కి విరాళం

కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26



గణనాథుని నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానమునకు విరాళం 1,00,216,రూపాయలు,దాత భోజనం పాటి కస్తూరిమ్మ , వారి కుటుంబ సభ్యులు, తిరుపతి వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, మాజీ చైర్మన్ మోహన్ నాయుడు, తదితరులు ఉన్నారు.

# చిందేపల్లిలో ఘనంగా రక్తదాన శిబిరం :

## 35 మంది గ్రామస్తులచే రక్తదానం

ఏర్పేడు,స్వర్ణసాగరం ఫిబ్రవరి 26




ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో గురువారం రక్తదాన శిబిరం ఉత్సాహంగా సాగింది. స్థానిక శ్రీ ద్రాక్షాయని, పార్వతీ సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగలపూడి గిరిధర్ రెడ్డి అధ్యక్షతన ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.తిరుపతికి చెందిన రక్షణ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు. గ్రామానికి చెందిన సుమారు 35 మంది యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ముఖ్యంగా చిందేపల్లి గ్రామం నుండి తిరుపతిలోని ఎస్జీఎస్ కళాశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం ఎంతో మేలు చేస్తుందని, ఈ శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విశేష పుష్ప అలంకరణతో సరస్వతి దేవి విగ్రహం.

## జడ్పీ హైస్కూల్లో సరస్వతి దేవి పూజ.





ముత్తుకూరు.. స్వర్ణసాగరం

మండల కేంద్రంలో ఈదూరు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల నందు గురువారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి దేవి కి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి విశేష పుష్పాలంకరణ చేశారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని ఆచరించారు. హై స్కూల్ హెడ్మాస్టర్ సిహెచ్ శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహకారం అందించారు. పూజ అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సాగింది. అదే విధంగా తీర్థ ప్రసాదాలు పంపిణీ జరిగింది.

# ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ.





ముత్తుకూరు... స్వర్ణసాగరం

బ్రహ్మ దేవి గ్రామంలో గురువారం మత్స్య కళాశాల బి ఎఫ్ ఎస్ సి చివరి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ చెత్తను తొలగించారు. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ప్రోగ్రాం ఆఫీసర్ కే త్రివేణి నేతృత్వంలో ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థిని విద్యార్థులు సేకరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, నీటి వనరులు కలుషితం, మత్స్య సంపదతో పాటు ఆరోగ్యం పై పడే ప్రభావాలను గ్రామస్తులకు విద్యార్థులుసమగ్రంగా తెలియపరిచారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకొని ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా బ్రహ్మదేవి ఉండేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రోగ్రాం ఆఫీసర్ గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ సమేత దక్షిణామూర్తి స్వామికి 11 గ్రాముల బంగారు తాళిబట్టు వితరణ

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 26:



నాగలాపురం మండలం సురుటపల్లి గ్రామంలో వెలసి ఉండు శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి గురువారం ఉదయం 5:00 గంటలకు శ్రీ గౌరీ సమేత శ్రీ దక్షిణామూర్తి స్వామికి విశేషముగా అభిషేకములు జరగడం ఆనవాయితీ అట్టి అభిషేకములకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత వారి మిత్ర బృందం స్వర్ణ గౌరీ సభ్యులు 22 మందితో కలిసి స్వామి అభిషేకములో పాల్గొని అమ్మవారికి 11 గ్రాములు బంగారు తాళిబొట్టు వితరణ చేశారు.అనంతరం ఆలయ అర్చకులతో వేదమంత్రాలు నడుమ ఆశీర్వదించి బంగారు తాళిబొట్టును దేవస్థానానికి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన పురపాలక పాలకవర్గం

స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26



డోర్నకల్ మున్సిపాలిటీ ప్రజల ఆశలు ఆకాంక్షల నడుమ నూతన పాలక సభ్యులు బాధ్యతల స్వీకరణ మహోత్సవం సర్వమత పెద్దల ప్రార్థనలు,మంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకులు పాలన ఆరంభించారు.ఈ సందర్భంగా పుర చైర్ పర్సన్ రాజకుమారి హరినాథ్ బాబు, వైస్ చైర్ పర్సన్ మాద లావణ్య శ్రీనివాస్ మాట్లాడారు.పట్టణ ప్రజలు తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని తెలిపారు.పట్టణంలో ప్రధాన సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పాలకవర్గ సభ్యులతో కలిసి కుంటుబడిన అభివృద్ధిని పరుగులు పెట్టించి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుటకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే సెయింట్ ఆగ్నెస్ పాఠశాల కరస్పాండెంట్ ఆంతోని,ప్రిన్సిపల్ హెలెన్ రాణి పాలక సభ్యులను ఘనంగా సన్మానించారు. హిందూ,ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్,కమిషనర్ నిరంజన్ ,కౌన్సిలర్లు ఎల్లావుల సువర్ణ హరికృష్ణ,బానోతు ప్రమీల,బాదావత్ వీరన్న,దారావత్ విజయ రమేష్,బాదావత్ హేమలత, నవీన్,గుగులోతు రాము, బోరగల శరత్,మల్లం ప్రవీణ అనిల్,బొబ్బల సంధ్య,బడేటి రామ్ కోటేష్,ఆంగోత్ శైలజ, గార రమేష్,మాజీ చైర్మన్ వీరన్న,మాజీ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పట్టణ అధ్యక్షులు సుమేర్ జైన్, మాజీ కౌన్సిలర్ తేజావత్ సంధ్యరమేష్,తాళ్లూరి హనుమ,ఏపూరి రమణయ్య,ఖాదర్ బాబా,ప్రవీణ్,ఏడమా కంటి రవి, పవన్, మున్నా,సత్యనారాయణ,ఆంగోత్ వెంకన్న,నంద తదితరులున్నారు.

# శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం






## - వారం పాటు భద్రత అవగాహనా కార్యక్రమాలు, పోటీలు

శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26, 2026:

55వ జాతీయ భద్రతా వారోత్సవాలు గురువారం శ్రీసిటీలో ప్రారంభమైంది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ జెండా ఊపి లాంఛనంగా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీసిటీ సిబ్బంది మరియు స్థానికులకు ఈ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, వారిచే భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో.. యాక్సిడెంట్లు, ఇతర ప్రమాదాలు నివారించడానికి భద్రతా అంశాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు అవగాహన పెంచడమే ఈ భద్రతా వారోత్సవాల లక్ష్యం అన్నారు. పని ప్రదేశాలలో అధికశాతం ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న ఆయన, దీనిని నివారించేందుకు శ్రీసిటీ, పరిశ్రమలు కలసి తరచూ తమ ఉద్యోగులు, కార్మికులకు భద్రత పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రతా వారోత్సవాలలో భాగంగా వారం రోజుల పాటు వివిధ అవగాహనా కార్యక్రమాలతో పాటు భద్రత ప్రధానాంశంగా శ్రీసిటీ ఉద్యోగులు, ఈ ప్రాంతంలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్ (సేఫ్టీ) నరేంద్రబాబు తెలిపారు. మార్చి 4 న ముగింపు ఉత్సవం జరుగుతుందన్నారు.

# కృష్ణపట్నం గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమం




ముత్తుకూరు.. స్వర్ణసాగరం

కృష్ణపట్నం గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణపై గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మరియు అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్యాన్ని మెరుగ్గా ఎలా ఉంచుకోవాలో గ్రామస్తులకు వివరించారు. ఇంటి పరిసరాలు, గ్రామ వీధులు, రోడ్లను శుభ్రంగా నిర్వహించే విధానాలు, చెత్తను మరియు విస్మరించిన వస్తువులను గ్రామానికి దూరంగా ఒకే చోట సక్రమంగా వేయాల్సిన అవసరాన్ని విశిష్ట అతిథులు స్పష్టంగా తెలియజేశారు. శుభ్రమైన పరిసరాల వల్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంశంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామస్తులు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌తో పాటు అదానీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాగాల శివకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ను సత్కరించిన అంబేద్కర్ సేవా సంగం సభ్యులు

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 26



డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పురపాలక పాలకవర్గం సభ్యులు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్ పర్సన్ మాధ లావణ్య శ్రీనివాసు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. డోర్నకల్ పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సంఘం సభ్యులు కొప్పుల శంకర్, ఏపూరి రమణయ్య, నర్సింగ్, గాజుల వేణు, రాంబాబు తదితరులు ఉన్నారు

# హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత.

ముత్తుకూరు.. స్వర్ణసాగరం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందే బాలికలు అంతర్జాలంలో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుజాత తెలిపారు. గురువారం ప్రిన్సిపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి ఒకటో తేదీన ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.30 నిమిషాల నుంచి 11 గంటలు , జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశపరక్ష మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 నిమిషాలు, జూనియర్ ఇంటర్ ఐఐటి నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 4.30 నిమిషాల వరకు జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు సీట్లకు దరఖాస్తు చేసుకున్న బాలికలకు వచ్చేనెల 8వ తేదీన రెండు గంటల నుంచి మధ్యాహ్నం 3.30 నిమిషాల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. పరీక్షలకు హాజరవుతున్న బాలికలు ఒక గంట ముందుగా నిర్దేశించిన సమయంలో హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు వెంట తీసుకుని రావాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో నిబంధనలు పాటించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# విద్యార్థులు గణితము పై అవగాహన ఉండాలి

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ





మండల కేంద్రంలోని వెస్ట్ వరత్తూర్ ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం గురువారం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూడు, నాలుగు ,ఐదు తరగతి విద్యార్థులను గణితము లోని బాడ్మస్ పై అవగాహన కలిగి ఉండాలి. బాడ్మాస్ తెలుసుకుంటే గణితం నేర్చుకోవడం చాలా సులభం అన్నారు. గణితమే విద్యార్థులకు భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. అన్ని సబ్జెక్టుతో పోల్చితే గణితం చాలా సులువు అని, విద్యార్థులకు తెలిపారు. అనంతరం నేరిని కండ్రిగ ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 2/26/2026 10:24 PM Page 3



స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/1908
జాతీయ తెలుగు దినపత్రిక



# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ




రామకుప్పం స్వర్ణసారం ఫిబ్రవరి 27)

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో గ్రామీణ ప్రాంతాల పాఠశాలల సైతం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధనలను అందిస్తున్నాయని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ వెంకటరమణ పేర్కొన్నారు, గురువారం ఆయన మండల పరిధిలోని కెంపసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యా ప్రమాణాలను పాటిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులచే పాటాలను విద్యార్థులకు బోధిస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుల్లో ముందుండాలని ఈ ప్రాంత విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచి మండలానికి మరియు కుప్పం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంటల రెడ్డి, గ్రామ పెద్ద కోదండరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను డాక్టర్ సుధాకర్ రెడ్డి, టిడిపి నేత సుబ్రీ ,పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు శంకరప్ప, ప్రధానోపాధ్యాయులు అన్సర్, ఉపాధ్యాయులు కె .నరేంద్ర, కె. రాజేంద్ర ప్రసాద్, కె.దిలీప్ కుమార్, మహబూబ్ జాన్, లత, రంగనాథ్, అంజప్ప , కన్నయ్య ,పిల్లల తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్షణ స్పందన సమస్యల పరిష్కారం

## కాంగ్రెస్ నాయకులు మల్లం అనిల్



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 26

డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో నెలకొన్న మంచినీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి సమస్యలను కాంగ్రెస్ నాయకులు మల్లం అనిల్, పరిష్కరించేందుకు సహాయశక్తుల కృషి చేస్తున్నారు. గురువారం కొందోజు వారి వీధిలో మంచినీటి పైపులు పగిలి నీరు వృధాగా పోవడంతో విషయం తెలుసుకున్న మల్లం అనిల్ వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. అలాగే వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యేక్షిస్తు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు అత్యంత కీలకమని సూచించారు

# గణనాథుని సేవలో ఏపీ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ లీలా కృష్ణ



కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 26

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న లీలా కృష్ణ. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి నీ దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదలశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ లీలా కృష్ణ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , ఈ కార్యక్రమంలో డీఈఓ సాగర్ బాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శివ ప్రసాద్, సూపర్డెంట్ వాసు, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, తవణంపల్లి మండల అధ్యక్షుడు శివ, బంగారుపాళ్యం ఉపాధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ఐరాల మండలం ప్రధాన కార్యదర్శి పసుపులేటి తులసి, తదితరులు ఉన్నారు.

# నవ సమాజ ఫెడరేషన్ (ఎన్.ఎస్.ఎఫ్ )తిరుపతి జిల్లా,ఓజిలి మండలం మండల అధ్యక్షులుగా ధారా తులసి నియామకం.



స్వర్ణ సాగరం( నాయుడుపేట) ఫిబ్రవరి 26.

నవ సమాజ ఫెడరేషన్ తిరుపతి జాతీయ కార్యాలయంలో 15వ వార్షికోత్సవం జాతీయ కార్యదర్శి ఎం నందిని అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సైనికులు, తిరుపతి యూత్ హాస్టల్ మేనేజర్ పూతలపట్టు మోహన్ రెడ్డి విచ్చేశారు. ఎన్.ఎస్.ఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు నీరు గట్టు నగేష్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎఫ్ సంస్థ గతంలో చేపట్టిన ప్రజాసేవ కార్యక్రమాలను, విజయాలను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా యువకులు స్వచ్చందంగా ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, పెరికలంపాటి కండ్రిగ గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతురాలు సేవా తత్పురాలైన ధార తులసిని ఓజిలి మండలం అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరిబాబు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు మాయారి వెంకటేశులు నియమించారు. పైవారు మాట్లాడుతూ 2011వ సంవత్సరం అందరికి విద్యా, వైద్యం, ఉపాధి తిరుపతిలో ప్రారంభించిన సంస్థ కేంద్ర, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్నందున తిరుపతి జిల్లా ఓజిలి మండలం మండల అధ్యక్షులుగా ధార తులసి నియామకం అభినందనీయ మన్నారు. దార తులసి మాట్లాడుతూ ఇలాంటి ఉన్నత బాధ్యతను అప్పగించిన కేంద్ర రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు యం.డి రఫీ, మెడికల్ విభాగం అధ్యక్షులు విజయ భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తలారి సూరిబాబు, రాయలసీమ అధ్యక్షులు సభావత్ భరత్ నాయక్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భార్గవి,తిరుపతి జిల్లా అధ్యక్షులు మాయారి వెంకటేశులు, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు పెనుబాకు కామేశ్వరి, కార్యదర్శి తనూజ, యువజన నాయకులు రూపేష్, ఎన్.ఎన్. ఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నేరుగట్టు వెంకటరమణ, ఇంచార్జ్ నవీన్ రెడ్డి, పాత్రికేయులు మరియు ఎన్.ఎస్.ఎఫ్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన జనసేన నాయకులు యువరాజు స్వేరో



తవణంపల్లి.స్వర్ణసాగరం. ఫిబ్రవరి 26

తవణంపల్లి మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు యువరాజు స్వేరో గురువారం చిత్తూరు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా యువరాజు స్వేరో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, తవణంపల్లి మండలంలోని ఎ. గొల్లపల్లి గ్రామంలోని బి.సుబ్రమణ్యం అనే అతను పూర్తి వైకల్యంతో బాధపడుతున్నారని అతనికి వెంటనే వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అలాగే వారి పిల్లలకు గురుకుల పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పించాలని కోరారన్నారు. అందుకు గౌరవ కలెక్టరు సానుకూలంగా స్పందించారని,పింఛన్ మంజూరు చేయిస్తామని హమీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో యువరాజు స్వేరో, జనసేన నాయకులు చందు, లాలు, హర్ష, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# గుండె నిండా సంతోషంతో మన్నెమాల దంపతులకు దీవెనలు..

## – పొనక దంపతులు



మనుబోలు, స్వర్ణసాగరం :

గుండె నిండా సంతోషంతో వివాహ జీవిత ప్రయాణం దైవ దీవెనలతో నిండు నూరేళ్ళు పిల్లాపాపలతో అద్భుతంగా సాగాలని మనసారా మాజీ రాష్ట్ర చైర్ పర్సన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సంస్థ మాజీ చైర్మన్ పొనక దేవసేనమ్మ, శివాబి న్యూస్ ఛానల్ అధినేత పొనక శివకుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పిడూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకలు గురువారం ఉదయం సంప్రదాయ తెలుగు వాతావరణంలో ప్రశాంతంగా, కుటుంబ సభ్యులు అత్యంత సన్నిహితుల సమక్షంలో కనులకు వీనులు విందుగా నెల్లూరు పీవీఆర్ కళ్యాణ మండపం లో జరిగింది. పెళ్లి మండపం సాంప్రదాయ అలంకరణలతో ఆకట్టుకుంది. నూతన వధూవరులు విష్ణుతేజ –సాయిహర్షిక సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు.

# దీర్ఘకాలిక పరిష్కారానికి విధ్యుత్ అదాలత్

## ఎక్సక్యూటివ్ ఇంజనీర్ కె. వి. నరేంద్ర రెడ్డి



స్వర్ణసాగరం వాకాడు

గత కొంతకాలంగా విధ్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పరిష్కారం చూపెందుకే విధ్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించామని గూడూరు డివిజన్ ఎక్సక్యూటివ్ ఇంజనీర్ కె. వి. నరేంద్ర రెడ్డి అన్నారు వాకాడు కేంద్రలోని విధ్యుత్ సబ్ స్టేషన్ నందు గురువారం విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యతిధిగా సి. జి. ఆర్. ఎఫ్ సంస్థ చైర్మన్ రిటైడ్ న్యాయమూర్తి శ్రీనివాసఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు,స్వాతంత్ర సభ్యులు విజయలక్ష్మి పాల్గొన్నారు సందర్భంగా ఆర్థిక సభ్యులు మధు కుమార్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం( సి.జి.ఆర్.ఎఫ్)ను స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసి ఏ.పీ ఆర్సి రెగ్యులేషన్ల ప్రకారం నడుస్తుందని టెక్నికల్, ఫైనాన్స్ నుండి ఒక్కరు , కన్స్యూమర్ ఇండిపెండెంట్ మెంబర్‌తో ముగ్గురు సభ్యులతో కూడిన ఈ వేదికలో నెపర్ లోపాలు, లూజ్ లైన్ల సమస్యలు, ఇతర ఫిర్యాదులపై స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కాకపోతే లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని, డిపార్ట్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చి వివరణల ఆధారంగా 60 రోజుల్లోగా పరిష్కరం చూపుతామని , ఆన్‌లైన్‌లో ఏపీ ఎస్పీ.డీ.సీ.ఎల్ యాప్ ద్వారా, డైరెక్ట్‌గా లేదా తిరుపతి కార్యాలయ విభాగానికి పోస్ట్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తాం అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మూడు అర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఎక్సక్యూటివ్ ఇంజనీర్స్ శశికళ, విజయ లక్ష్మి దేవి, అకౌంట్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంటెంట్స్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన టీడీపీ -- ఇంటి వద్దే CMRF చెక్కుల పంపిణీ



ఏర్పేడు,స్వర్ణ సాగరం ఫిబ్రవరి26

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపితమైంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల ఋషితమ్మ చేతుల మీదుగా, ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలోని వివిధ గ్రామాల బాధితులకు జవీ=ఖీ చెక్కులు వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. మొత్తం 14 మందికి రూ.15,75,390/– విలువైన సహాయాన్ని అందజేస్తూ, కష్టకాలంలో ప్రజల వెంట టీడీపీ నిలుస్తుందన్న విశ్వాసాన్ని పార్టీ నాయకత్వం మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి,సూరి నాయుడు చంద్రశేఖర్ నాయుడు, గాలి కృష్ణవేణి,కేకే రమణ, గుణ యాదవ్, రాఘవేంద్ర,రాజ్ కుమార్, కేశనేని సుబ్రహ్మణ్యం రాచేటి సుబ్రహ్మణ్యం ఆయా గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వ్యాపారస్తులు చెల్లించాలి.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఫిబ్రవరి 26.



తిరుపతి జిల్లా నాయుడుపేటలో వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇటువంటి పెనాల్టీ లేకుండా ఫిబ్రవరి 28వ తేదీ లోపు చెల్లించాలని లేనియెడల మార్చి 31 లోపు 25% పెనాల్టీతో చెల్లించవలసి ఉంటుందని మార్చి దాటిన తర్వాత 50% పెనాల్టీతో చెల్లించాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని ప్రతి దుకాణ షాపుకు వెళ్లి లైసెన్స్ ఫీజును కట్టించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొందరు వ్యాపారస్తులు లేబర్ లైసెన్స్ ఉంది అని ట్రైడ్ లైసెన్స్ తీసుకోవడం లేదని,ట్రైడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని కావున పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు ట్రెడ్ లైసెన్స్ వెంటనే తీసుకోవాలని లేనియెడల పట్టణంలో ఉన్న వ్యాపారస్తులకు నోటీసులు పంపించి కోర్టులో కేసు ఫైల్ చేసి కోర్టు ద్వారా జరిమానా విధించేటట్టు చేస్తుందని తెలిపారు..

# పెట్రోల్ బంకు లో నగదు గల్లంతు

## - రూ : 4 లక్షల పైచిలుకు

మనుబోలు, స్వర్ణ సాగరం:



ఓ ప్రముఖ పెట్రోల్ బంక్ లో పనిచేస్తూ కుమార్ అనే వ్యక్తి సుమారు రూ.4 లక్షల పైగా నగదుతో పరారైన సంఘటన గురువారం రాత్రి మనుబోలు మండల పరిధిలోని వెంకన్నపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ యం. శివ రాకేష్ సమాచారం మేరకు వెంకన్నపాలెం ప్రముఖ ఆయిల్ పెట్రోల్ బాంకు ఓనర్ రాజశేఖర్ రెడ్డి వద్ద మేనేజర్‌డక్యాషియర్ నమ్మకంగా సంవత్సరం నుండి పని చేస్తున్న కుమార్ నగదుతో పరారయ్యారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.



# విరోష్.. పెళ్లి జోష్..
# అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం

## 'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం

## బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం





విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు.

'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది.

రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి.

పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.


**బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్**

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనశ్శాంతిని ఇచ్చే ఇల్లు తనే అని నాకు అర్థమైంది' అంటూ విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తం చేశారు.



# కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న వైష్ణవి

'బేబీ' చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది వైష్ణవి చైతన్య. ఫస్ట్ మూవీతోనే క్లాసిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ..ప్రస్తుతం వరుస మూవీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'ఎపిక్' ఒకటి. ఈ సినిమాతో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండతో జతకట్టబోతుండగా.. మూవీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ బ్యూటీ కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. హాట్‌స్పాట్ డైరక్టర్ విఘ్నేష్ కార్తీక్‌తో జివి ప్రకాష్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఫీమేల్ లీడ్ కోసం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్నీ పనులు కంప్లీట్ కాగా.. త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారు మేకర్స్. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. వైష్ణవి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే!!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ రివేంజ్ రొమాంటిక్ లవ్ స్టోరీ 'డెకాయిట్'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'రూబారూ' ప్రోమో రిలీజ్ చేశారు. 'జూలీయట్.. నువ్వు ఉంటావు కదా' అని స్టార్ట్ అయిన ఈ ప్రమోలో అడివి శేష్, మృణాల్ ఇన్నోసెంట్ లుక్స్ ఆకట్టుకుంటుండగా.. ఫైనల్‌గా అడివి శేష్ జైల్లో ఉన్నట్లు చూపిస్తూ ప్రోమో కట్ చేశారు. ఈ ప్రోమోను సోషల్ మీడియా వేదికగా హీరో అడివి శేష్ షేర్ చేస్తూ.. 'జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే' అనే ట్యాగ్‌ను జోడించి ఆసక్తిని పెంచాడు. కాగా.. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో.. ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్, సునీల్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య 'డెకాయిట్' చిత్రం ఉగాది కానుకగా మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# జాంబీల హంగామా మళ్లీ మొదలు

'జాంబీ రెడ్డి' అనే సరికొత్త ప్రయోగంతో హీరోగా ఎంట్రీ ఇచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజా సజ్జా.. ప్రజెంట్ బాక్సాఫీస్ వద్ద వరుస బ్లాక్ బస్టర్స్‌తో సంచలనం సృష్టిస్తున్నాడు.పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్న ఈ యువ హీరో.. ఇప్పుడు తన కెరీర్‌లో ఫస్ట్ హిట్ ఇచ్చిన జోనర్‌లో మళ్లీ అడుగుపెడుతున్నాడు. తెలుగులో మొదటి జాంబీ సినిమాగా తెరకెక్కి రికార్డు క్రియేట్ చేసిన 'జాంబీ రెడ్డి'కి సీక్వెల్‌గా ఇప్పుడు 'జాంబీ రెడ్డి 2' పట్టాలెక్కడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా.. మొదటి భాగం (జాంబీ రెడ్డి)కి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని ఓ సర్‌ప్రైజింగ్ డైరెక్టర్ హ్యాండిల్ చేయబోతున్నారని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో జాంబీల హంగామా మామూలుగా ఉండబోదని తెలుస్తుండగా.. ఈ ఎగ్జైటింగ్ న్యూస్‌తో ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.